

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

విద్యుత్ స్తంభాల మరమ్మత్తులు, భారీ చెట్లు నరికివేత తదితర కారణాలవల్ల శనివారం నగరంలోని పలు ప్రాంతాలలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏపీఎస్పీడీసీఎల్ తిరుపతి అర్బన్ డివిజన్ వెన్నుకోటి చంద్రశేఖర రావు తెలిపారు. ఈస్ట్ సెక్షన్, రూరల్ మంగళం, మాధవ నగర్ సెక్షన్ లోని 11కెవి మాస్క్ ఫీడర్, 11 కెవి శ్రీనగర్ కాలనీ ఫీడర్ పరిధిలోని భవాని నగర్, మాస్క్ రోడ్, ఏడి బిల్డింగ్, కెవిపివి నగర్, గాయత్రీ నగర్, గాంధీ పురం, శ్రీనగర్ కాలనీ, తిరుమల నగర్ ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. అంతరాయాన్ని గమనించి సహకరించాలని వినియోగదారులను కోరారు.

ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న నారా భువనేశ్వరి (ఫైల్‌ఫోటో)



చంద్రబాబు... ఇక 'పక్కా' లోకల్

గృహప్రవేశానికి కుటుంబ సమేతంగా హాజరు

25న గృహ ప్రవేశం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

చంద్రబాబు మొన్నటివరకూ 'లోకల్' ఔనో కాదో గాని, ఆదివారం నుంచి మాత్రం 'పక్కా' లోకల్.. ఎన్నో విమర్శల అనంతరం కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం కడపల్లె పంచాయతీ శివపురం గ్రామంలో రెండు ఎకరాల విస్తీర్ణంలో విశాలమైన భవనాన్ని నిర్మించారు. గృహప్రవేశానికి 25వ తేదీ సిఎం చంద్రబాబు మూడు రోజుల పర్యటనకు కుటుంబ సమేతంగా రానున్నారు. చంద్రగిరి నియోజకవర్గం నారావారిపల్లికి చెందిన సిఎం చంద్రబాబుకు కుప్పం నియోజకవర్గంతో విడదీయలేని అనుబంధం ఏర్పడింది.

1978లో చంద్రగిరి నుంచి చంద్రబాబు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 1983లో టీడీపీలో చేరకుండా చంద్రగిరి నుంచే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన చంద్రబాబు టీడీపీ అభ్యర్థి మేడసాని వెంకట్రామానాయుడు చేతిలో ఓటమి చెందారు. ఆ తరువాత టీడీపీలో చేరారు. అనంతరం తన రాజకీయ మజిలీని కుప్పంకు మార్చుకున్నారు. మొదటిసారి ఆయన 1989లో కుప్పం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. అప్పటి నుంచి ఓటమి అంటే తెలియని విధంగా 2024 ఎన్నికల వరకు ఆయన ఎనిమిది ఎన్నికల్లో వరుస విజయాలకు కుప్పం ప్రాంత ఓటర్లు పట్టం కడుతున్నారు. అందుకు ప్రధానంగా అక్కడి ప్రజలతో మమేకం కావడమే అనేది రాజకీయ పరిశీలకుల అభిప్రాయం. అంతేకాకుండా, కుప్పంలో నేతలు, నాయకులను ఏకతాటిపై నడిపించారు. కార్యకర్తలను సుశిక్షిత సైనికులుగా మార్చుకోవడంలో సమర్థవంతమైన నాయకులను తయారు చేయడం ద్వారా ప్రతి గ్రామం నుంచి నాయకులతో నేరుగా సంబంధాలు ఏర్పరుచుకున్నారు. ఆ విధంగా నారావారిపల్లెకు మంచి కుప్పం ప్రాంత ప్రజలతో మమేకం అయ్యారు.

సొంత ఇంటి నిర్మాణంతో విమర్శలకు చెక్

కుప్పం నుంచి ఇప్పటికి ఎనిమిదిసార్లు సీఎం చంద్రబాబు విజయం సాధించారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్ష నేతగా వచ్చినా ఆయన కుప్పంలోని ఆర్ అండ్ బీ అతిథి గహంలో బస చేసేవారు. 'కుప్పం ప్రజలు ఇన్నిసార్లు ఆదరించారు. చంద్రబాబుకు కుప్పంలో సొంత ఇల్లు లేదు" అనేది వైసీపీ సంధించిన ఆరోపణలు. దీనికి సమాధానం చెప్పాలని మూడేళ్ల కిందట సీఎం చంద్రబాబు నిర్ణయించుకున్నారు. కుప్పం-పలమనేరు జాతీయ రహదారిపై శాంతిపురం మండలం కడపల్లె పంచాయతీ శివపురం వద్ద సీఎం చంద్రబాబు మూడేళ్ల కిందట సొంత ఇంటి నిర్మాణం ప్రారంభించారు. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా చంద్రబాబు భార్య నారా భువనేశ్వరి, వారి కొడుకు నారా లోకేష్ కుప్పం పర్యటనకు వచ్చిన సందర్భాల్లో నిర్మాణ పనులు పర్యవేక్షించారు. అధికారంలో లేని సమయంలో కూడా కుప్పంలో తిరుపతి గంగమాంబ జాతర, పార్టీ వ్యవహారాలు చూడడానికి వచ్చిన సందర్భాల్లో నారా భువనేశ్వరి తమ ఇంటి నిర్మాణ పనులు పరిశీలించడం, అవసరమైన మార్పులు, సూచనలు చేసేవారని అక్కడి టీడీపీ నేతలు చెప్పారు. కుప్పం నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు సొంత ఇల్లు, పార్టీ కార్యాలయం కూడా అందుబాటులోకి రానుంది.

నేడు కుప్పంకు చంద్రబాబు రాక

ఈనెల 24-26 తేదీల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటన నేపథ్యంలో అందుకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్ల పై శుక్రవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలుతో కలిసి పరిశీలించారు. ఈనెల 25 న శాంతిపురం మండలం కడపల్లి పంచాయతీ శివపురం గ్రామం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత ఇంటి గహప్రవేశం కార్యక్రమం ఉన్నందున ఇందుకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లు, రూట్ మ్యాప్, సంబంధిత అంశాలపై అడ్వాన్స్ సెక్యూరిటీ లైసెనింగ్ (ఏఎస్ఎల్)లో భాగంగా వి.కోట నుండి శాంతిపురం మండలం ముఖ్యమంత్రి సొంతింటి వద్ద, గుడిపల్లి మండలం ద్రావిడ యూనివర్సిటీ గ్రౌండ్ నందు హెలిపాడ్,కుప్పం పి ఈ ఎస్ మెడికల్ వరకు భద్రతా ఏర్పాట్లును పరిశీలించి తగు ఆదేశాలు జారీ చేశారు. వి.కోట నుండి కుప్పం వరకు రోడ్డు పక్కన చెట్లు పొదలు తొలగించి, పారిశుధ్యం నిర్వహణ,హెలిపాడ్, మెడికల్ కళాశాల ముఖ్యమంత్రి సొంతింటి వద్ద పరిసర ప్రాంతాల వద్ద శానిటేషన్ నిర్వహణ చేపట్టాలని పక్కా గా చేయాలని డిపిఓను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్య మంత్రి సొంతింటి వద్ద వాహనాల పార్కింగ్ ను ఏర్పాటు చేయాలని, ఆరోగ్య శాఖ వారి బందం ఉండాలని, టెంపరరీ మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పటిష్ట బ్యారికేడింగ్ తో పాటు కట్టు దిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని ఎస్పీ ఆదేశించారు. ఈ ఏఎస్ఎల్ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ నందకిషోర్, పిఆర్ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, కుప్పం, పలమనేరు ఆర్డిఓలు శ్రీనివాస రాజు, డి పి ఓ సుధాకర్ రావ్, భవానీ, ఏఆర్ డిఎస్ పి.మహబూబ్ బాషా పాల్గొన్నారు.



ఏర్పాట్లలో చిత్తూరు జిల్లా కలెక్టర్



పోలీసుల అదుపులో చొంగ కార్చుకుంటూ 'మందుబాబు'

నా 'దారే' రహదారి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

కూటమి ప్రభుత్వ పాలనలో మద్యం ఏరులై పారుతోంది. అనుమతులున్న దుకాణాలతో పాటు అనధికార బెల్టు షాపుల్లో విచ్చలవిడిగా మద్యం దొరుకుతోంది. 24 గంటలూ మద్యం అందుబాటులో ఉండడంతో మందుబాబులు ఫూటుగా తాగి ఊగుతున్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే కూటమి సర్కారు కూడా చీప్ బ్రాండ్లను ప్రవేశ పెట్టడంతో మందుబాబులకు క్వార్టర్ తాగితే చాలు కిక్కు నషాలానికి ఎక్కుతోంది. దాంతో వాళ్ళేం చేస్తున్నారో వారికే తెలియడం లేదు. అత్యంత రద్దీగా ఉండే ఆర్టీసీ బస్టాండ్ మూడు రోడ్ల కూడలిలో శుక్రవారం మధ్యాహ్నం ఓ తాగుబోతు వీరంగం సష్టించాడు. నడి రోడ్డుపై కూర్చుని ఎంచక్కా మద్యం సేవించాడు. ' నా డబ్బు..నా మందు.. నేను తాగుతున్నా' అడిగేదెవరు అంటూ మూత తిప్పడం మొదలు పెట్టాడు. తాగుతా.. మళ్ళీ మళ్ళీ తాగుతా.. ఇక్కడే తాగుతా అంటూ ఊగిపోయాడు. సదరు తాగుబోతు వీరంగంతో చూసిన వాళ్లంతా ముక్కున వేలేసుకున్నారు. ముక్కంటీ మాయదారి మందు ఎంత పనిచేస్తోందంటూ సనుక్కుంటూ వెళ్లిపోయారు. నడి రోడ్డుపై తాగుబోతు వీరంగాన్ని కొందరు యువకులు వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పెట్టారు. ఎప్పటి లాగే పోలీసులు తాపీగా స్పందించి తాగుబోతును వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి కిక్కు దిగాక కౌన్సిలింగ్ ఇచ్చారు. అతనిపై పబ్లిక్ న్యూసెన్స్, ఓపెన్ బూజింగ్ కేసులు పెట్టారు. కాగా పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో ఇలాంటి సంఘటనలు నిత్య కృత్యాలుగా మారాయి.

అడ్డంగా కిక్కుబాబుల ఆగడాలు



రోడ్డు మధ్యలో దారికి అడ్డంగా..



టిటిడిఎక్స్ అఫిషియో సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన తుడ చైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి

(వార్త జనరల్‌లో..)

మృతుని కుటుంబానికి రూ.25 లక్షలు ఇవ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి రైల్వే స్టేషన్ సమీపంలో చింతలచేను వద్ద రైల్వే వారి బట్టలు ఉతికే మేకనైజ్డ్ లాండ్రీ లో పనిచేస్తున్న సమయంలో బాయిలర్‌లో వేసిన కెమికల్‌లో పడి పానుగంటి రమేష్ చనిపోవడం బాధాకరమని, అతని కుటుంబానికి 25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని సిఐటియు నగర అధ్యక్షుడు టి. సుబ్రమణ్యం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నెల్లూరు జిల్లాకు చెందిన పానుగంటి రమేష్ కు భార్య బిడ్డ ఉన్నారు. బతుకు తెరువు కోసం మేకనైజడ్ ల్యాండ్రీలో పనిచేస్తున్నాడని అన్నారు. ఈ కంపెనీ ఓనర్ పై బాధితులు ఈస్ట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు వెంటనే నమోదు చేసి మేకనైజ్డ్ లాండ్రీ ఓనర్ ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కంపెనీ లేబర్ డిపార్ట్మెంట్ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్నారని, కనీస ప్రమాణాలు పాటించట్లేదని ఆరోపించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు.

4న 'ఎస్పీ' పాటల పోటీలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

చలనచిత్ర దిగ్గజ గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం జయంతి పురస్కరించుకొని జూన్ 4వ తేదీన జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల వేదికగా ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించే పాటల పోటీల్లో గాయనీ, గాయకులు పాల్గొనాలని జిల్లా నాయకులు గెడి వేణు శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. 'ఎస్పీ బాలు జ్ఞాపకాలలో ఓ సాయంత్రం' అంటూ నిర్వహించే ఈ పాటల పోటీలకు వయసుతో నిమిత్తం లేకుండా అందరూ అర్హులేనని తెలిపారు. రూ. 100 ప్రవేశ రుసుముతో పోటీల్లో పాల్గొన వచ్చని సూచించారు. పోటీల్లో పాల్గొనే గాయనీ గాయకులు కేవలం బాలు పాటలు మాత్రమే పాడాలని స్పష్టం చేశారు. సోలో, డ్యూయెట్లకు అవకాశం ఉందనీ, డ్యూయెట్ సాంగ్ పాడే గాయకులు ఫిమేల్ సింగర్ ను తమ వెంట తీసుకురావాలని సూచించారు. అలా కాకుంటే రెండు వెర్షన్లు సదరు గాయకులే పాడాల్సి ఉంటుందని అన్నారు. ఈనెల 28వ తేదీ లోపు దక్షిణ కైలాస నగర్ లోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో దరఖాస్తులు నేరుగా సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. వివరాలకు సెల్: 9849354172 నంబర్ ను సంప్రదించాల్సిందిగా కోరారు.

రేపు యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

యుపిఎస్‌సి సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ 2025 సంబంధించిన పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. పరీక్షల నిర్వహణపై కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎస్పి హర్షవర్ధన్‌రాజు, అబ్జర్వర్ హన్సవదనలతో కలిసి యూపిఎస్సీ ప్రత్యేక అధికారి ఎన్.జి.అజ్మీర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈనెల 25న ఆదివారం నిర్వహించనున్న ఈ పరీక్షలను 12 ప్రభుత్వ కళాశాలలు, ఒక ప్రైవేట్ కళాశాలలో మొత్తం 13 సెంటర్లలో నిర్వహించనున్నారు. ఈ పరీక్షలకు 5261 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఉదయం 9.30-11.30, మధ్యాహ్నం 2.30-4.30 మధ్య పరీక్షలు జరగనున్నాయి. ఒక గంట ముందే పరీక్షా కేంద్రం వద్దకు అభ్యర్థులు హాజరు కావాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. జామర్లను ఏర్పాటు చేసి, బయటి వ్యక్తులు పరీక్షా కేంద్రాల్లోకి రాకుండా జాగ్రత్తలు తీసుకోనున్నారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, తిరుపతి అడిషనల్ ఎస్పీ శ్రీనివాస రావు, తిరుపతి మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ చరణ్ తేజ్, డి ఎం అండ్ హెచ్ ఓ బాలకష్ణ నాయక్, డ్వామా పిడి శ్రీనివాస రావు, డి.ఆర్.డి.ఏ పిడీ శోబన్ బాబు పాల్గొన్నారు.

రుయాలో 'సిటీ డయాగ్నొస్టిక్ సెంటర్'పై సమీక్ష

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

రుయా ఆస్పుపత్రి నందు నూతనంగా నిర్మించిన సిటీ డయాగ్నొస్టిక్ సెంటర్, ఎక్విప్‌మెంట్‌పై సంబందిత వైద్య అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేసారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని మిని సమావేశ మందిరంలో రుయా ఆసుపత్రి నందు నూతనంగా నిర్మించిన సిటీ డయాగ్నొస్టిక్ సెంటర్ , ఎక్విప్ మెంట్ పై సంబందిత వైద్య అధికారులతో సిటీ డయాగ్నస్టిక్ సెంటర్ కు కావాల్సిన ఎక్విప్ మెంట్, ఖర్చులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా అవసరమైన ఆసుపత్రికి కావాల్సిన మెడికల్ ఎక్విప్ మెంట్ కొనుగోలు చేయుటకు ప్రతిపాదనలను తయారుచేసి సమర్పించాలని , అలాగే సిటీ డయాగ్నొస్టిక్ సెంటర్ లో ల్యాబ్ టెక్నీషియన్ డిప్యుటేషన్ పై విధులు కేటాయించవలసినదిగా తిరుపతి జిల్లా వైద్య అధికారి డాక్టర్ బాలకష్ణ నాయక్ ను ఆదేశించారు. రుయా ఆసుపత్రిలో 134 రక్త, మూత్ర, ఇతర ముఖ్యమైన పరీక్షలుకు గాను 60 టెస్టులు నిర్వహిస్తున్నామని ఇంకా 74 టెస్టులు పరీక్షలు నిర్వహించుటకు కావలసిన ఎక్విప్ మెంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు . అందులో 15 టెస్టులకు సంబంధించి అదనంగా ఎక్విప్ మెంట్ కిట్ అవసరముందని తెలిపారు. తిరుపతి పరిసర ప్రాంతాల్లో వున్న సుమారు 20 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి వచ్చే రోగులకు సంబంధించిన పరీక్షలు అన్నీ కూడా ఈ సెంటర్ లో చేసేందుకు అవసరమైన ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో రుయా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ రాధా, తిరుపతి జిల్లా వైద్యాధికారి డాక్టర్ బాలకష్ణ నాయక్, ఎస్ వి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. జి.రవి ప్రభు పాల్గొన్నారు.



కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల ధర్నాకు ఐద్వా మద్దతు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు తమ సమస్యలు పరిష్కరించాలంటూ గత 25 రోజులుగా ఆయా డిఎంహెచ్ఓ కార్యాలయాల వద్ద ధర్నా చేస్తున్నారు. శుక్రవారం వారి ధర్నాకు ఐద్వా జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఐద్వా జిల్లా కార్యదర్శి డాక్టర్ పి.సాయిలక్ష్మి మాట్లాడుతూ పనిభారం ఉన్నా ఎప్పటికైనా తమను రెగ్యులరైజ్ చేస్తారని, తమ వేతనాలు పెంచుతారని,ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తారన్న ఆశతో వారు పనిచేస్తున్నారన్నారు. గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లోఉపకరణాల కొరత ఉందన్నారు. 'సామాజిక ఆరోగ్యాన్ని కాపాడుతూ, సేవలందిస్తున్న వారికి గౌరవం ఇవ్వాలి' అనే నినాదంతో ధర్నా కొనసాగుతోంది. తమ డిమాండ్లు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపడతామని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు హెచ్చరించారు.

గురువారం రికార్డు స్థాయిలో భక్తుల దర్శనం

ప్రజాశక్తి - తిరుమల

వేసవి రద్దీ నేపథ్యంలో తిరుమలలో వారం రోజులుగా భక్తుల తాకిడి పెరిగింది. సాధారణంగా గురువారం ఉదయం తిరుప్పావడ సేవ, సాయంత్రం పూలంగి సేవ ఉన్న కారణంగా భక్తులకు దర్శన సాధారణంగా రెండు మూడు గంటలు పైగా తగ్గుతుంది. సాధారణంగా కేవలం 62 నుండి 63 వేల మంది భక్తులు మాత్రమే శ్రీవారిని దర్శించుకుంటారు. అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి నేతత్వంలో, తిరుమలలోని అన్ని విభాగాలను ఎప్పటికప్పుడు సమన్వయపరుస్తూ, దాదాపు పదివేల మందికి పైగా భక్తులకు దర్శనం కల్పించారు. ఈ కారణంగా తొలిసారి గురువారం 72,579 మంది శ్రీవారిని దర్శించుకున్నారు. విశేష కషి చేసిన అన్ని విభాగాల సిబ్బందిని అదనపు ఈవో అభినందించారు.

అదనపు ఈవో ఆకస్మిక తనిఖీలు

తిరుమలలో భక్తుల రద్దీ పెరగడంతో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి శుక్రవారం వేకువజామున దర్శన క్యూలైన్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కష్ణతేజ విశ్రాంతి భవనం వద్ద క్యూలైన్లలో శ్రీవారి సేవకులు పంపిణీ చేస్తున్న అన్న ప్రసాదాలు, పాలు, తాగునీటిపై ఆరా తీసి టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలపై భక్తుల నుండి అభిప్రాయాలు తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

టీటీడీకి విరాళంగా మరో కియోస్క్ యంత్రం

తిరుపతిలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయానికి శుక్రవారం ఉదయం కియోస్క్ యంత్రాన్ని సౌత్ ఇండియన్ బ్యాంక్ విరాళంగా అందించింది.క్యూ ఆర్ కోడ్ యంత్రంతో యూపిఐ మోడ్ లో రూ. లక్ష వరకు భక్తులు విరాళంగా అందజేయవచ్చు. ఇప్పటికే సౌత్ ఇండియన్ బ్యాంక్ ప్రతినిధులు ఒక కియోస్క్ మిషన్ అందించగా తిరుమల మాతశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదాలు భవనంలో అందుబాటులో ఉండగా, ఈరోజు ఇచ్చిన మిషన్ ను తిరుపతి శ్రీ కోదండరామస్వామి ఆలయం లో ఉపయోగంలోకి రానుంది. కియోస్క్ మిషన్ లను తిరుమల అన్నదానం, పద్మావతీ గెస్ట్ హౌస్, సీఆర్వో ఆఫీస్ , దేవుని కడప, తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి ఆలయం, అమరావతి, ఒంటిమిట్ట, శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయం, వకుళామాత ఆలయం, కపిలతీర్థం ఆలయం, హైదరాబాద్, చెన్నై , బెంగళూరు, విజయవాడ లలో టిటిడి వినియోగిస్తోంది. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియన్ బ్యాంక్ ప్రతినిధులు ఏ.వి.నిరంజన్, ఆర్.వెంకటరావు, డి.అశోక్ వర్ధన్, ఆలయ డిప్యూటీ ఈవో బి. నాగరత్న, ఐటీ డిజీఎం బి.వేంకటేశ్వర్లు, ఏఈవో బి. రవి, సూపరింటెండెంట్ డి. ముని శంకర్ పాల్గొన్నారు.



తిరుమలలో మద్యం మత్తులో పోలీసులు హల్‌చల్

ప్రజాశక్తి -తిరుమల తిరుమలలో మద్యం మత్తులో పోలీసులు హల్‌చల్ చేశారు. .కర్నూలుకు చెందిన ముగ్గురు కానిస్టేబుళ్లు మద్యం మత్తులో తిరుమలకు వచ్చారు. ఘాట్ రోడ్డులో ర్యాష్ డ్రైవింగ్‌తో పలు వాహనాలను ఢీకొట్టారు. రోడ్డుపై నానా హంగామా చేశారు. ఫుల్‌గా మద్యం తాగి భక్తులను ఇబ్బందులకు గురిచేశారు. తిరుమల పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీస్ స్టేషన్‌కు వారిని తరలించారు. కర్నూలుకు చెందిన కానిస్టేబుళ్లు రాజశేఖర్, ఓంకార్ నాయక్, షేక్ సరాఉద్దీన్‌గా గుర్తించారు. డ్రంక్ డ్రైవ్ టెస్ట్‌లో 300 పాయింట్లు చూపించినట్లు సమాచారం. ఓ కానిస్టేబుల్ ఘటన స్థలం నుంచి పరారీ కాగా, పోలీసులు విచారణ చేపట్టారు.

సమస్యల తక్షణ పరిష్కారానికే ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

సూళ్లూరుపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ప్రతి శుక్రవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. సమస్యలు తక్షణ పరిష్కారమే ప్రజా సమస్యల పరిష్కార వేదిక ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పేర్కొన్నారు.తెచ్చిన అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారికి తెలియపరచి తక్షణమే సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. వచ్చిన ప్రతి అర్జీని ఆన్లైన్‌లో నమోదు చేసి వాళ్లకు రసీదు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సూళ్లూరుపేట నియోజకవర్గం లో ఉన్న 6 మండలాల్లో ఉన్న ఏ సమస్య అయినా తమ వద్దకు తీసుకొని రావాలని, సమస్యలు కచ్చితంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలిపారు. పై కార్యక్రమంలో దొరవారి సత్రం తెదేపా మండల అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు, సూళ్లూరుపేట టౌన్ తెదేపా అధ్యక్షులు ఆకుతోట రమేష్, బొమ్మన పలణి పాల్గొన్నారు.

కార్యకర్తలకు టిడిపి అండ

రాష్ట్ర జోన్ కోఆర్డినేటర్ దీపక్ రెడ్డి వెల్లడి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

రాష్ట్ర అభివద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని, గత ఐదు సంవత్సరాలు రాష్ట్రం అధోగతిగా మారిందని టిడిపి రాష్ట్ర జోన్ కోఆర్డినేటర్ దీపక్ రెడ్డి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం తిరుపతిలోని కచప్ప ఆడిటోరియంలో తిరుపతి జిల్లా మినీ మహానాడు కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా వీరు మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రంలో రాక్షస పాలన సాగిందని విమర్శించారు. రాష్ట్ర అభివద్ధికి జగన్ మోహన్ రెడ్డి ఒక పైసా కూడా ఖర్చు చేయలేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రాక రాష్ట్రంలో లక్షా 80వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు వెనక్కి వెళ్లిపోయాయని గుర్తు చేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి పట్టించుకోకపోవడం వల్ల అనేక సమస్యలు ఎదురయ్యాయన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి తెచ్చుకోవాల్సిన 92 పథకాలకు సంబంధించిన డబ్బులు కూడా జగన్మోహన్ రెడ్డి తెచ్చుకోకుండా వదిలి వేశారన్నారు. చంద్రబాబు సీఎం అయిన వెంటనే రాష్ట్ర అభివద్ధి కోసం నిరంతరంగా శ్రమిస్తున్నారని గుర్తు చేశారు. ఇటు అమరావతి అటు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో టిడిపి కార్యకర్తల పై పెట్టిన కేసును ఎత్తివేస్తామన్నారు.టిడిపి కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని వారి అభ్యున్నతికి పార్టీ పాటు పడుతుందని పేర్కొన్నారు. తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ మాట్లాడుతూ ఈ మహానాడులో రెండు నిర్ణయాలను అమలు చేయనున్నట్టు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్లాస్టిక్ని నిషేధించడమే కాకుండా పచ్చదనం పరిశుభ్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామన్నారు. శ్రీకాళహస్తి ఎంఎల్ఎ బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో రైతులకు సాగు చేసుకోవడానికి నీటి వసతి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. రైతులు పంటలు పండించుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని వేళల్లో నీళ్లు అందుబాటులో ఉండే విధంగా చూస్తామన్నారు. తిరుపతి టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోఏడు నియోజకవర్గాల్లో వచ్చిన సమస్యలను మహానాడు దష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించడానికి కషి చేస్తామన్నారు. కడపలో జరిగే మహానాడు ను జయప్రదం చేయాలని కోరారు

గూడూరును నెల్లూరులో కలపండి

గూడూరు నియోజకవర్గంను నెల్లూరు జిల్లాలో కలిపే విధంగా ఈ మహానాడులో నిర్ణయం తీసుకోవాలని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ తెలిపారు తిరుపతిలో జరిగిన మినీ మహానాడు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గూడూరు నెల్లూరు జిల్లాకు దగ్గర్లో ఉందని, తిరుపతికి దూరంగా ఉందని, తమ నియోజకవర్గ ప్రజలు అనేక ఇబ్బందులు గురవుతున్నారని ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు దష్టికి తీసుకెళ్లానన్నారు. కడపలో జరిగే మహానాడులో దీన్ని తీర్మానం చేసి ఆమోదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సులూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయలక్ష్మి, వెంకటగిరి ఎమ్మెల్యే రామకష్ణ, శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యేలు సత్రవాడ ముని రామయ్య, ఎస్ సి వి నాయుడు, టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఏ రవి నాయుడు, మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్.సి మునికష్ణ, టిడిపి మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ పాల్గొన్నారు.



తిరుపతి మినీ మహానాడులో ఎన్టీఆర్‌కు నివాళి

'చెత్త' ఏరుకుంటూ.. పారేసుకుంటూ..



పైభాగాన వల లేకుండా చెత్త తీసుకెళుతున్న మున్సిపాలిటీ ట్రాక్టర్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి పట్టణంలో మున్సిపల్ పారిశుద్య కార్మికులు చిత్తశుద్ధితో చెత్త సేకరణ చేపడుతున్నారు. పట్టణ నలుమూలల వెళ్లే సేకరించిన చెత్తను ట్రాక్టర్లలో తీసుకెళ్లి తంగేళ్లపాలెం సమీపంలో ఉన్న డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. ఇక్కడ వరకు బాగానే ఉన్నా చెత్తను ట్రాక్టర్లలో నింపి తీసుకెళ్లే క్రమంలో ట్రక్కుపై భాగంలో వల అమర్చడం లేదు. ఫలితంగా చెత్త గాలికి ఎగిరి మళ్లీ రోడ్లలో, వీధుల్లో పడుతోంది. దీంతో పట్టణవాసులు ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి చెత్తను సేకరించే ట్రాక్టర్లపై వలలు అమర్చాలని ప్రజలు కోరుతున్నారు.

జేసీఐ ఆధ్వర్యంలో అన్నదానం



అన్న దానం చేస్తున్న జేసీఐ సభ్యులు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: జేసీఐ అలుమిని క్లబ్, జేసీఐ తిరుపతి సంయుక్తంగా ఈరోజు ఉదయం 7:30 గంటలకు తిరుపతిలోని స్విమ్స్ సమీపంలోని ప్రభుత్వ ప్రసూతి మహిళల ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 'ప్రణీత్ ఫౌండేషన్' వ్యవస్థాపకులు ప్రణీత్ పెనుమాడు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జేసీఐ ఇండియా అంతర్జాతీయ కమిషన్ చైర్మన్ డా. ఎన్.బి. హర్షవర్ధన్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ కమిటీ సభ్యులు జె.ఎల్. మనోహర్, వ్యవస్థాపకులు (పాస్ట్ సొల్యూషన్స్) కె. శ్రీనివాసరావు, జెసిస్ జోన్ వైస్ చైర్మన్ జి.శంకర్, జేసీఐ తిరుపతి వైస్ ప్రెసిడెంట్ మునీ లక్ష్మి, కోశాధికారి ఎన్.దిలీప్ రెడ్డి ఇతర జెసిఐ, జెసిస్ సభ్యులు పాల్గొన్నారు.

33 కెవి ఫీడర్లు ప్రారంభం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ఎస్.ఈ. సురేంద్ర నాయుడు ఆదేశాల మేరకు రెండు132 కె.వి పరిధిలో గల 33 కె.వి. తొండ్ల గార్డెన్, 33 కెవి శ్రీవి కాంప్లెక్స్ బ్రేకర్లను ఏపీఎస్పీడీసీఎల్ టౌన్ డివిజన్ ఈఈ చిన్నకోటి చంద్ర శేఖర్ రావు శుక్రవారం విద్యుత్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 87 లక్షలు ఖర్చుతో రెండు 33 కె.వి. తొండ్ల గార్డెన్, 33 కెవి శ్రీవి కాంప్లెక్స్ బ్రేకర్లు నిర్మించాం అని తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా, కొత్త ఫీడర్లు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్ఐవిపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న మన సంస్కృతి కళా సంస్థ బృందం

ప్రజాశక్తి -దొరవారిసత్రం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థల ఆధ్వర్యంలో మన సంస్కృతి కళా సంస్థ బృందం వీధి నాటకం ద్వారా శుక్రవారం హెచ్.ఐ.వి/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగముగా దొరవారిసత్రం మడలంలోని కుప్పారెడ్డిపాళెంలో వీధి నాటకము ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండాఎలాగా సమాజంలో కలసి జీవించాలి తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో నవజీవన్ సి.సి పి.యు ప్రాజెక్టు మేనేజర్, కె. బాలాజి,ఓ.ఆర్.డబ్ల్యూ వి.ఐశ్వర్య, ఎ.యన్.యమ్ జి.శ్రీ లత,పి.ఇ డి. నాగార్జునమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పోరాట ఫలితమే ఆర్టీసీ ఉద్యోగులకు భద్రత

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: నేషనల్ మజ్దూర్ యూనియన్ పోరాట ఫలితంగానే ఆర్టీసీ ఉద్యగులకు ఉద్యోగ భద్రత కల్పించే 1/2019 చట్టాన్ని అమలు చేయాలని డిపో అధికారులకు ఆదేశాలు వచ్చాయని నేషనల్ మజ్దూర్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షులు పీవి రమణా రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో అధికారులను అసోసియేషన్ యూనిట్ డిపో అధ్యక్షులు సుందరం, కార్యదర్శి శివ కుమార్, గ్యారేజి అధ్యక్షులు రమేష్, వైస్ ప్రెసిడెంట్ వాసు, జిల్లా జాయింట్ సెక్రటరి కుమార్ తదితరులు ఆర్టీసీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.

నాణ్యమైన ఆహారం అందించండి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: ప్రజలకు అన్నా క్యాంటీన్ల ద్వారా నాణ్యమైన ఆహారం అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య నిర్వాహకులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం నగరంలోని అన్నా క్యాంటీన్లను, తిమ్మినాయుడు పాలెం వద్ద అభివద్ధి పనులతో పాటు పారిశుధ్యం ను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో నాలుగు ప్రాంతాల్లో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్లలో పేద ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించాలని అన్నారు.

బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోండి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తిరుపతి నియోజకవర్గ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవల్ ఏజెంట్లను త్వరగా నియమించుకోవాలని తిరుపతి నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాల మేరకు శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాతా శిశు మరణాలపై అవగాహన

ప్రజాశక్తి - రేణిగుంట: ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో అన్నాస్వామి పల్లి, ఇందిరానగర్ అంగనవాడీలో కిశోర బాలికల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగనవాడి సూపర్వైజర్ హేమావతి మాట్లాడుతూ కిశోర బాలికలు హై స్కూల్ స్థాయి నుంచి గోల్ అనేది సెట్ చేసుకోవాలని, ఆ గోల్ ప్రకారం వారి కలలను సాకారం చేసుకోవాలని, బాలికలు బాగా చదివి ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా విద్యను కొనసాగించాలని తెలియజేశారు. మహిళా సంరక్షణ కార్యదర్శి షర్మిల మాట్లాడుతూ ఆడ మగ ఇద్దరూ సమానమేనన్నారు. ప్రగతి రేణిగుంట మండల కోఆర్డినేటర్ జయలక్ష్మి, అంగన్వాడి టీచర్ గుర్రమ్మ, కోమల, ఆశా వర్కర్ముని పూర్ణ పాల్గొన్నారు.

అడుగడుగునా గుంతలు..

అధికారుల కళ్లకు గంతలు

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని ఆలత్తూరు రోడ్డు అడుగడుగునా గుంతలమయమై అధ్వానంగా ఉండటంతో ప్రయాణం దుర్భరంగా మారింది. శ్రీకాళహస్తి – తడ రోడ్డు నుంచి అలత్తూరు మీదుగా రెడ్డిగుంట బాడవ, పీవీకండ్రిగ మీదగా 15 కిలో మీటర్ల రోడ్డును ఏర్పాటు చేశారు. ఈ రోడ్డులో అలత్తూరు, రెడ్డిగుంటబాడవ, భవానీ శంకరపురం గ్రామాల్లో క్వారీలు, క్రషర్ల నుంచి నిత్యం పదుల సంఖ్యలో అధిక లోడ్‌తో మెటల్, డస్టు చెన్నైకి తరలిస్తుంటారు. సామర్థ్యానికి మించి టిప్పర్లు మెటల్ తీసుకుపోవడంతో రోడ్డు గుంతలమయంగా మారిపోయింది. వైసీపీ ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలలో కనీస మరమ్మతులు చేపట్టకపోవడంతో రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. రోడ్డు గుంతలమయం కావడంతో అలత్తూరుకు వస్తున్న వాహనదారులు ఈ





రోడ్డుపై ప్రయాణించాలంటే నానా అవస్తలు పడుతున్నారు. కత్తివారికండ్రిగ, పట్టాభి గిరిజన కాలనీ వద్ద రోడ్డు గుంతలమయంగా ఉండటంతో ఆర్టీసీ బస్సును అధికారులు ఆపివేశారు. గుంతల వలన ద్విచక్రవాహనాలు ప్రమాదాలబారిన పడి అనేక మంది గాయపడిన సంఘటలు ఉన్నాయి. ప్రస్తుతం మూడు రోజుల నుంచి వర్షాలు కురుస్తుండటంతో రోడ్డులో గుంతలు ఎక్కువ అయి మరీ ముందుకు కదలలేని పరిస్థితులు ఏర్పాడ్డాయి. ఎన్నిసార్లు గ్రామస్తులు సంబంధిత అధికారులకు విన్నవించుకున్నా వారు స్పందించడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్లాని పరిసర గ్రామస్తులు కోరుతున్నారు. లేని పక్షంలో రోడ్డుపై బైటాయించి నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

నేడు 'ఏకుదారం' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - రామచంద్రపురం (తిరుపతి రూరల్): కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాల తెలుగు సహాయ ఆచార్యులు, రచయిత డాక్టర్.బి.నాగ శేషు రచించిన 'ఏకుదారం' పుస్తకం ఆవిష్కరణ తిరుపతి, న్యూ బాలాజీ కాలనీ, యూత్ హాస్టల్లో శనివారం జరగనుందని రచయితలు ఆర్.సి.కృష్ణస్వామి రాజు, బొమ్మి శెట్టి రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి శ్రీ వేంటేశ్వర విశ్వవిద్యాలయ ఓరియంటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ పి.సి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై పుస్తక ఆవిష్కరణ చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి భాషాభిమానులు, కవులు, రచయితలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

దుగరాజ పట్నం మేజర్ పోర్టు నిర్మాణాన్ని చేపట్టండి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు, టవర్ క్లాక్ సెంటర్‌లో దుగరాజపట్నం మేజర్ పోర్టు నిర్మాణం చేపట్టాలని, అలాగే క్వార్ట్జ్ , సిలికా గనులను పేదవారికి కేటాయించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ చింతామోహన్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుగ్గరాజ పట్నం మేజర్ పోర్టు నిర్మాణం చేపట్టకుండా నౌకా నిర్మాణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గూడూరు నియోజకవర్గం ప్రజలకు చెవ్వుల్లో పూలు పెడుతున్నారన్నారు. మేజర్ పోర్టు నిర్మాణం చేపడితే నిరుద్యోగ సమస్య తీరుతుందన్నారు. గూడూరు రూపు రేఖలు మారుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రామ కృష్ణ, చంద్ర శేఖర్, చందన మూడి శివ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మండల సర్వ సభ సమావేశం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాల పేట, టీడీపీ మండల సర్వ సభ సమావేశం శుక్రవారం టిడిపి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి చిత్తూరు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి, ఎన్నికల పరిశీలకులు చినబాబు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆదేశాలు మేరకు వడమాల పేట నూతన అధ్యక్షుడిగా దాము యాదవ్, ప్రధాన కార్యదర్శిగా శివ రాయల్, ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల పరిశీలకులు చిన్న బాబు ప్రకటించారు. అనంతరం పార్టీ సమన్వయ సమావేశ ఎన్నికలో సహకరించిన కార్యకర్తలు నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు ధనంజయులు నాయుడు, మహిళ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ ప్రసన్న, హైమావతి, నియోజకవర్గ అనుబంధ సంఘ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయానికి బొలెరో వాహనం, వంట సామగ్రి బహూకరణ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: స్థానిక శ్రీకాళహస్తీశ్వరాలయానికి నవయుగ ఇంజనీరింగ్ సంస్థ రూ.13.50 లక్షలు విలువచేసే బొలెరో వాహనాన్ని శుక్రవారం బహూకరించింది. ఆ వాహన తాళాలను ఈవో బాపిరెడ్డికి నవయుగ సిబ్బంది స్థానిక ఆలయ పరిపాలన భవనం వద్ద అందజేశారు. నవయుగ ఇంజనీరింగ్ సంస్థ రాజగోపురాన్ని పునర్నిర్మాణం చేసిన సంగతి తెలిసిందే. అదేవిధంగా నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం పూడిపర్తి గ్రామానికి చెందిన సారంగం రామచంద్రయ్య కుటుంబం శుక్రవారం రూ.91 వేలు విలువచేసే గ్రైండర్, ట్రేలను వితరణగా అందజేసింది. నిత్యాన్నదాన పథకానికి సామగ్రిని వినియోగించాల్సిందిగా దాతలు కోరారు. డిప్యూటీ ఈవోఎన్.ఆర్ కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సిమ్స్‌లో నోటిఫికేషన్‌తో ఉద్యోగుల్లో ఆందోళన

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) లో నూతనంగా నోటిఫికేషన్ రానుందని, 10 ఏళ్ల నుండి 20 ఏళ్ల సర్వీసు గల ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఎటువంటి న్యాయం జరగడంలేదని నోటిఫికేషన్ పై ఔట్సోర్సింగ్ ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమైందని స్విమ్స్ ఎంప్లాయిస్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి శినప్ప అన్నారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఆప్కాస్‌లో చేరామని, ఇన్నేళ్లుగా వైద్యం కోసం స్విమ్స్ హాస్పిటల్‌కు వచ్చే వారికి ఎంతో సేవ చేశామని, ఉద్యోగులకు టైం స్కేల్ అమలు చేయాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధీకరించాలని, టీటీడీ ఉద్యోగులకు అందించే ఉచిత వైద్య చికిత్సను తమకు వర్తింపజేసేలా నిర్ణయం తీసుకోవాలని సిమ్స్ డైరెక్టర్‌కు మెమరాండం ఇవ్వడం జరిగిందన్నారు. టీటీడీ ధర్మకర్తల మండలి పెద్దలు, స్విమ్స్ డైరెక్టర్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పట్ల మానవతతో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్. హేమరాణి, భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా కన్వీనర్ స్వర్ణలత, చంద్రకాంత్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలోని ఫెన్సింగ్ తొలగింపు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీ ప్రభుత్వ భూమిలో కొందరు భూ ఆక్రమణకు యత్నించి వేసిన ఫెన్సింగ్ ను శుక్రవారం రెవెన్యూ అధికారులు తొలగించారు. చెన్నాయిగుంట గ్రామ లెక్క దాఖలా సర్వేనెంబర్ 226 లోని ఎ5.30 సెంట్లు భూమి ఉంది. ఇందులో కొంత భాగాన్ని ఆక్రమించేందుకు కొందరు కూసాలు నాటి ఆక్రమణకు యత్నించారు. స్థానికుల సమాచారంతో తిరుపతి అర్బన్ తహశీల్దార్ భాగ్యలక్ష్మి ఆదేశాలతో వీఆర్వో ప్రసాద్, వీఆర్‌ఏలు నందా, సిద్దయ్యలు ప్రభుత్వ భూమి ఆక్రమిత ప్రదేశానికి చేరుకొని ఆ కూసాలను పగలగొట్టి తొలగించారు. ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని రెవిన్యూ అధికారులు హెచ్చరించారు.

హెచ్చరిక బోర్డు తొలగించాలని వినతి

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: వివాదాస్పద భూమి, గ్రామాభివృద్ధికి ఉపయోగపడే విధంగా రెవెన్యూ అధికారులు సహకరించాలని కోరుతూ, మండలంలోని తలారి వెట్టు పంచాయతీ పరిధిలో ఉన్న ఎన్టీఆర్ నగర్ వాసులు శుక్రవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తలారివెట్టు రెవెన్యూ లెక్క దాఖలాలో సర్వే నెంబర్ 83లో, సుమారు 3.88 సెంట్లు భూమి కాలవ పోరంబోకు కింద గ్రామస్తులు సాగు చేసుకుంటున్నారని తెలిపారు. ఆ భూమిని వరదయ్యపాలెం మండలానికి చెందిన మోతుబరి రైతు ఆక్రమించుకుని అనుభవిస్తున్నారని తెలిపారు. ఈ విషయం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, రెవెన్యూ అధికారులు సదరు వ్యక్తికి తెలియపరచడమేకాక, ఈ భూమి ప్రభుత్వానికి సంబంధించినది దీనిలోకి ఎవరు ప్రవేశించరాదంటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. దీంతో గ్రామస్తులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును తొలగించి, గ్రామానికి ఉపయోగపడే దేవాలయ నిర్మాణానికి గానీ, గ్రామంలో మరణించిన వారి దహన సంస్కారాలకు స్మశానం ఏర్పాటుకుగానీ ఆ భూమిని వినియోగించాలని కోరుతున్నారు. రెవెన్యూ అధికారులు స్పందించి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. మా గ్రామానికి సంబంధించిన భూమి మాకే సొంతం కావాలని కోరారు. వీరికి మద్దతుగా సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య పాల్గొన్నారు.

ట్రాయ్ కన్స్యూమర్ అడ్వైజర్ గ్రూప్ సభ్యుడిగా చిట్టిబాబు



ప్రజాశక్తి - రామచంద్రపురం : టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) కన్స్యూమర్ అడ్వైజర్ గ్రూపు సభ్యుడిగా చిట్టిబాబును నియమించినట్లు సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ నంద కిషోర్ చౌదరి తెలిపారు. శుక్రవారం ట్రాయ్ కాగ్ సభ్యుడు చిట్టిబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల పరిధిలోని టెలికాం వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. నేటి ఆధునిక యుగములో కమ్యూనికేషన్ వ్యవస్థ, టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న తరుణంలో వినియోగదారులకు సదస్సులు, సమావేశాలు నిర్వహించి ట్రాయ్ బలోపేతం చేయడానకి కృషి చేస్తానన్నారు. కేబుల్ ప్రసారాల వ్యవస్థతో పాటు ప్రభుత్వరంగ సంస్థ అయిన టెలికాంకార్పొరేట్, టెలికాం కంపెనీస్ నుంచి,సేవలు పొందుతున్న కోట్లాదిమంది వినియోగదారులకు సూచనలు, సలహాలు ఇచ్చి, మెరుగైన సేవలను పొందేందుకు అవకాశం కల్పించారన్నారు. 2015 నుండి ట్రాయ్ కాగ్ మెంబెర్‌గా వ్యవహరిస్తున్నాని తెలిపారు. 2027 మార్చి వరకు ట్రాయ్ సభ్యుడుగా కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు.

ముమ్మరంగా భూముల రీసర్వే

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని తిమ్మభూపాలపురం గ్రామ రెవెన్యూలో భూముల రీసర్వే జరుగుతోంది. సర్వే కార్యక్రమాన్ని భూముల రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ చంద్రబాబునాయుడు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిమ్మభూపాలపురం గ్రామ రెవెన్యూ పరిధిలో తిమ్మభూపాలపురంలో 384.98 ఎకరాలు, చల్లమాంబపురం 265.55 ఎకరాలు, భూమిని రీసర్వే చేస్తామని తెలిపారు. ఇప్పటికే రెండు గ్రామాల సరిహద్దులను గుర్తించి రాళ్లను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. భూముల రీ సర్వేతో భూ సమస్యల పరిష్కారం అవుతాయని తెలిపారు. సర్వే అధికారులు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. భూముల రీ సర్వేకు రైతులు సహకరించాలన్నారు. గతంలో కూడా ఎలాంటి సమస్యలు ఉన్నా, ఈ సర్వే కార్యక్రమంలో తొలిగిపోతాయని కాబట్టి ఈ సర్వే కార్యక్రమంలో ప్రతి ఒక్క రైతు రెవెన్యూ అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాయల సర్వేయరు రాజ్ కుమార్ వీఆర్వోలు పాల్గొన్నారు.

చెస్ పోటీలో గోల్డ్ మెడల్

ప్రజాశక్తి-తిరుపతి (మంగళం): ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఫస్ట్ ఆసియన్ ఆన్ లైన్ చెస్ పోటీలలో మంగళంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహంలో ఉన్న బాలురు గోల్డ్ మెడల్ సాధించారని, తిరుపతిలో ఉన్న బాలికల వసతి గృహం బాలికలు రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్‌ను సాధించినట్లు ప్రభుత్వ బాలుర వసతిగృహం పర్యవేక్షణాధికారి త్రినాధరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాల, బాలికలను అభినందించారు. ఈ కార్యక్ర మంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ హైదరాబాద్ ప్రతినిధి తిమ్మప్ప, ఆర్బిట్ రేటర్ మల్లికార్జున్, చెస్ కోచ్‌లు సుధాకర్, సదాశివన్, హోమ్ పర్యవేక్షణాధికారులు పాల్గొన్నారు.

'ఎవరి దయాదాక్షిణ్యాలతోనూ ఎంపీపీగా ఎన్నికవలేదు'

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి రూరల్ మండలంలో మండల పరిషత్ అధ్యక్షుడిగా ఎవరి దయాదాక్షిన్యాలతో ఎంపీపీగా తాను ఎన్నికవ్వలేదని, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని తమ ఎన్నికపై చౌకబారుగా మాట్లాడడం సబబు కాదని తిరుపతి రూరల్ మండలం ఎంపీపీ మూలం చంద్రమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వైస్ ఎంపీపీలు యశోద, విడదల మాధవరెడ్డి లతో కలిసి ఆయన మాట్లాడారు. టిడిపి కార్యాలయంలో తమ కార్యకర్తలతో ఎమ్మెల్యే పులివర్తి నాని తాను గేట్లు తెరిచి ఉంటే వైసీపీకి చెందిన ఎంపీటీసీలు ఎప్పుడో తన వెంట వచ్చేవారని చెప్పారని, తాము తలుచుకొని ఉంటే ఎంపీపీ అయ్యేవారు కాదని చెప్పి సవాలు విసిరారన్నారు. దీనిపై తాము కూడా ఎమ్మెల్యేకు సవాలు విసురుతున్నామని తమ మూడు ఎంపీపీ, వైస్ ఎంపీపీల పదవులకు రాజీనామా చేసి తిరిగి పోటీలో నిలుస్తామని, ఎమ్మెల్యే కు సత్తా ఉంటే తమను ఓడించి తమ ఖాతాలో ఈ మూడు పదవులను వేసుకుంటారా అని సవాలు విసిరారు.

ఘనంగా ప్రారంభమైన సిపిఎల్

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : తిరుపతి ఎస్వీయు స్టేడియం వేదికగా నిర్వహిస్తున్న చిత్తూరు ప్రీమియర్ లీగ్ సీజన్-1(సిపిఎల్) శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య, ఏసీఏ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్, చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్ కుమార్ (క్రికెట్ విజయ్), కార్పొరేటర్లు నరసింహాచారి, నరేంద్ర, గ్యారీసన్ కాంట్రాక్టర్ హేమంత్ కుమార్ రెడ్డి, ఎడిఫై డైరెక్టర్ ప్రణీత్, మారుతి హాస్పిటల్ అధినేత డాక్టర్ మారుతి కృష్ణలు సిపిఎల్-1 ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మౌర్య మాట్లాడుతూ ఐపీఎల్ స్థాయిలో తిరుపతిలో సిపిఎల్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ టోర్నీలో రంజి, స్టేట్, డిస్ట్రిక్ క్రీడాకారులు ఆడుతుండడం ఎంతో గొప్ప విషయమని, ఇది వారి భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడు తుందని తెలిపారు. ఈ సీపీఎల్ క్రీడాకారులకు పునాదికావాలని, క్రీడాకారులు తమ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశిస్తున్నానన్నారు. సీడీసీఏ అధ్యక్షులు విజయకుమార్ (క్రికెట్ విజయ్)మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భారతదేశానికి ఆడాలని క్రికెట్ ఆడుతున్నానంటారు కానీ అది ఎలా సాధించాలి అనే దానిపై చాలామందికి అవగాహన లేదన్నారు. సరైన అవకాశాలు లేకపోవడం, ఇన్ఫ్రాస్ట్రక్చర్ లేకపోవడం కూడా అందుకు ఒక కారణమని దీనిని దృష్టిలో పెట్టుకునే ఎసిఏ గ్రామస్థాయి నుంచి ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేయాలని ముఖ్య సంకల్పంతో ఉందని పేర్కొన్నారు. టాలెంట్ ఉండి ఏ ఒక్క క్రీడాకారుడు తమ ప్రతిభకు అవకాశం లేదని బాధపడకూడదనే ఉద్దేశంతోనే ఈ సిపిఎల్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సిపిఎల్ ద్వారా ఏపీఎల్, ఐపిఎల్, జాతీయ స్థాయికి ఎదిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క క్రీడాకారుడు తమ ప్రతిభను నిరూపించుకోవాలన్నారు. అంతేకాక ఉమ్మడి



సరదాగా క్రికెట్ బ్యాటింగ్ చేస్తున్న కమిషనర్ మౌర్య

చిత్తూరు జిల్లా నుంచి ఎక్కువమంది ఏపీఎల్, ఐపిఎల్ ఆడాలన్నదే లక్ష్యంగా తాము ముందుకు వెళుతున్నామని సూచించారు. అందులో భాగంగానే త్వరలో అండర్ 16 ప్రత్యక్ష మ్యాచులు కూడా నిర్వహించనున్నట్లు క్రికెట్ విజయ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి రవి, కోశాధికారి గిరి ప్రకాష్, ఉపాధ్యక్షులు శ్రీధర్ కుమార్, శ్రీనివాసమూర్తి, మురళీ యాదవ్, జాయింట్ సెక్రెటరీ సతీష్ యాదవ్, ఈసీ మెంబర్స్ హరి ప్రసాద్, శివప్రసాద్, పసుపులేటి శివప్రసాద్, జెన్ కిరణ్, రంజి ప్లేయర్ రాకేష్, డిస్ప్లిన్ కమిటీ చైర్మన్ సత్య శ్రీనివాస్, డి.వి రమణ, అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

తేనెటీగల దాడిలో యువకుడికి గాయాలు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : 45 అడుగులు ఎత్తులో ఉన్న తేనె తొట్టెను తొలగించేందుకు యువకుడికి డబ్బుల ఎరవేశారు. డబ్బుకు ఆశపడిన యువకుడు తేనెటీగల దాడిలో గాయపడి ఆసుపత్రి పాలైన ఘటన శుక్రవారం తిరుపతిలో చోటు చేసుకుంది. స్థానికులు కథనం మేరకు వెస్ట్ చర్చ్ చేరువలోని జిల్లా కలెక్టర్ బంగ్లాకు అతి సమీపంలో



తేనె తుట్టెను తొలగించేందుకు బిల్డింగ్ పైకి ఎక్కిన యువకుడు

ఉన్న 4 అంతస్థుల బిల్డింగ్‌లో తేనె తొట్టి ఉంది. దాన్ని తొలగించేందుకు బిల్డింగ్ యాజమాన్యం రకరకాల ప్రయత్నాలు చేసింది. అయినా ఎవరు సాహసించలేదు. అటుగా వెళుతున్న ఉత్తరాదికి చెందిన 25 సంవత్సరాలు యువకుడికి డబ్బులు ఏరవేశారు. తేనె తొట్టెను తొలగిస్తే 10 వేల రూపాయలు ఇస్తామని ఆశ చూపారు. డబ్బులపై ఆశతో యువకుడు ఎలాంటి భద్రత చర్యలు కల్పించకపోయిన 45 అడుగులు ఎత్తులో ఉన్న తేనే తిట్టిన తొలగించేందుకు తాడు సహాయంతో పైకి ఎక్కాడు. తేనెటీగలు అతన్ని చుట్టుముట్టి దాడి చేశాయి. ప్రస్తుతం అతను తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ, వారు పెద్దగా స్పందించకపోవడం గమనర్హం.

పక్కా గృహాల నిర్మాణంపై సమీక్ష

ప్రజాశక్తి -కోట : కోట మండలం స్థానిక ఎంపిడిఓ దిలీప్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎన్ఆర్ఈజి ఎస్ఏపీవో, పొదుపు ఏపిఎం, హౌసింగ్ ఏఈలతో పక్కా గృహాల నిర్మాణంపై శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అయితే ఈ సమావేశంలో భాగంగా గృహాల నిర్మాణ దశలు నిమిత్తం జనవరి 1 నుంచి ఇప్పటివరకు నిర్ణయించినటువంటి 160 గృహములకు గాను ఇప్పటివరకు 53 గృహములు పూర్తి చేయగా మిగతా 107 గృహములను పూర్తి చేయుటకు సంబంధించిన పథకాలను చెందిన పిఎం ఏవై గ్రామీణ 16 -17, 17-18, 21-22 అలాగే పిఎంఏవై యుడిఏ 2022-23 పథకములకు సంబంధించిన లబ్దిదారుల గురించి లింటిల్ లెవెల్, రూఫ్ లెవెల్, ఆర్సిలో ఉన్న107 గృహాలను పూర్తి చేయుటకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అందరికి తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. దీనిపై లబ్ధిదారులకు ఐకెపి ద్వారా అదనపంగా ఋణాలు మంజూరు చేయు నిమిత్తం ఏపిఎం, ఏపీఓలతో 90 రోజుల పని దినములుకు సంబంధించి వారితో చర్చించి బిల్లులు మంజూరు చేయవలసినటువంటి నగదును వెంటనే విడుదల చేయుటకు వారికి ఆదేశాలు ఇచ్చారు. దీనిలో భాగంగా కోట మండలంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పొదుపు ఏపీఎమ్ అనీలా, ఎన్ఆర్ఈజిఎస్ పూర్ణిమ, హౌసింగ్ ఏఈ భాస్కర్ రావులు పాల్గొన్నారు.

జేమ్స్‌పై దాడిచేసిన దుండగులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి



అడిషనల్ ఎస్పీ రవిమనోహరాచారికి దళిత సంఘాల నాయకుల వినతి

ప్రజాశక్తి - తిరుపతి సిటి : ఈ నెల 15వ తేదీన విద్యార్థి జేమ్స్‌పై జరిగిన దాడికి సంబంధించి, దుండగులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని తిరుపతి జిల్లా అడిషనల్ ఎస్పీ రవిమనోహరాచారికి దళిత సంఘాల నాయకులు శుక్రవారం వినతిపత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన ఏఎస్పీ రవిమనోహరాచారి తప్పనిసరిగా హత్యాయత్నం కేసు నమోదు చేస్తామని, ఈ ఘటనతో సంబంధం ఉన్న ఏ ఒక్కరినీ వదలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎన్.శ్రీనివాసులు, అంబేద్కర్ భవన్ చైర్మన్ పరమశివన్, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు అంబేద్కర్ స్టార్ కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్ రావు, ఆర్.పి.ఐ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పి.అంజయ్య, ప్రముఖ దళిత నాయకులు ధన శేఖర్, రమేష్, ఇంద్రముని, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపుల వద్ద నిరంతర నిఘా

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం ద్వారా అనుమతి పొంది ఏర్పాటు చేయబడిన మద్యం షాపుల వద్ద నియమ నిబంధనలు కచ్చితంగా పాటించేలా నిరంతర నిఘా ఉంచినట్లు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి నాగమల్లేశ్వర రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. నిబంధనల అమలులో భాగంగా ఎక్సైజ్ అధికారులు జిల్లాలోని 11 ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్లో పరిధిలోని 250 మద్యం షాపుల వద్ద ప్రత్యేక నిఘా ఉంచుతూ నిర్దేశించిన సమయాలలోనే షాపులను తెరవడం, మూత వేయడం, మద్యం షాపుల పరిసరాలలో మద్యం సేవించడం లేకుండా కచ్చితంగా పాటించేలా కఠిన చర్యలు తీసుకున్నమన్నారు. దీనిపై ఉమ్మడి చిత్తూరు జిల్లా డిప్యూటీ కమిషనర్ విజయ శేఖర్ ఆధ్వర్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎక్సైజ్ అధికారులతో సమావేశం జరిపి తగిన సూచనలను ఇచ్చారన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన కేసులు నమోదు చేసి శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో చిత్తూరు అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసచారి, చిత్తూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్ ఇంటెండెంట్ లు కృష్ణ కిషోర్ రెడ్డి, వాసుదేవ చౌదరి, ఊహాసిరి రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆపరేషన్ సింధూర్ విజయోత్సవంపై తిరంగా ర్యాలీ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): పహల్గాం దాడికి ప్రతిగా భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూరం విజయోత్సవంపై తిరంగా ర్యాలీని నిర్వహిస్తున్నట్లు రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ సేవా సంస్థ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల తెలిపారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ర్యాలీ తిరుపతి నగర పరిధిలోని జ్యోతిరావు పూలే విగ్రహం నుండి మొదలై టౌన్ క్లబ్, నాలుగు కాళ్ల మండపం వరకు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దేవరాజులు, గుర్రప్ప, శ్రీదేవి, బాలాజీ పాల్గొన్నారు.

భూ కబ్జాచేసి.. జామాయిల్ పెంచి..



ప్రజాశక్తి - చిల్లకూరు : చిల్లకూరు మండల పరిధి, కడివేడు రెవెన్యూ, ఆముదాలకండ్రిగ, గర్భకండ్రిగ ప్రభుత్వ భూముల్లో సర్వేనెంబర్ 743 నుండి 800 వరకు గల భూమిలో సుమారు 1300 ఎకరాలు భూమి ఉంది. ఇందులో సుమారు 80 ఎకరాల భూమిని స్థానికంగా నివాసం ముడే రామలింగం ఆక్రమించుకుని జామాయిల్ సాగు చేసుకుంటున్నాడు. ఆ జామాయిల్ చెట్ల విలువ సుమారు 80 లక్షల రూపాయలుంటుందని గ్రామస్తులు తెలిపిరు. అతని భూ ఆక్రమణపై పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. 80 ఎకరాల భూమిని ఆక్రమించుకుని, జామాయిల్ చెట్లను పెంచి అమ్ముకుంటా ఉంటే ప్రభుత్వ అధికారులు చోద్యం చూస్తున్నారని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రామలింగంపై కేసులు పెట్టి అతడు అన్యాయంగా ఆక్రమించుకున్న భూములను పేదలకు పంచి, పట్టాలు ఇవ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.